# తెలంగాణ తేజ

పబ్లికేషన్స్ : తెలంగాణ

National telugu Daily

సంపుటి : 19 | సంచిక : 191 | శుక్రవారం 4-04-2025 | Chief Editor : L. Swamy Rao | పేజీలు : 6+ 8 | వెల : 2




## కెసిఆర్‌కు హైకోర్టులో ఊరట

### రైల్‌రోకో కేసు కొట్టివేత



**హైదరాబాద్,ఏప్రిల్3:**
బిఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు హైకోర్టులో ఊరట లభించింది. 2011లో నమోదైన రైల్‌రోకో కేసును ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. తెలంగాణ ఉద్యమ సమయంలో 2011 ఆగస్టు 15న సికింద్రాబాద్‌లో రైల్‌రోకో నిర్వహించారు. ఈ క్రమంలో పలువురిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితులు చెప్పిన వాంగ్మూలం ఆధారంగా కేసీఆర్‌ను 13వ నిందితుడిగా రైల్వే పోలీసులు చేర్చారు. ఈ మేరకు ప్రజాప్రతినిధుల కోర్టులో పోలీసులు అభియోగపత్రం దాఖలు చేశారు. ఈ కేసు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో.. కేసును కొట్టివేయాలంటూ కేసీఆర్ పిటిషన్ దాఖలు చేశారు. రైల్‌రోకో జరిగిన సమయంలో కేసీఆర్ సంఘటన స్థలంలో లేరని ఆయన తరఫు న్యాయవాది వాదించారు. కేసీఆర్ పిలుపుతోనే రైల్‌రోకో నిర్వహించారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ తన వాదనలు వినిపించారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం.. కేసీఆర్‌పై నమోదైన కేసును కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది.

## చట్టాన్ని ఎలా చేతుల్లోకి తీసుకుంటారు

### గచ్చీబౌలి భూములపై ప్రభుత్వానికి షాక్

చెట్ల నరికివేతపై ధర్మాసనం సీరియస్

ఎలాంటి పనులు చేపట్టవద్దన్న సుప్రీం ధర్మాసనం



**న్యూఢిల్లీ,ఏప్రిల్3:** కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. సుమోటాగా కేసు స్వీకరించిన ధర్మాసనం.. ఆ భూముల్లో ఎలాంటి పనులు చేపట్టవద్దంటూ స్టే విధించింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకూ తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై ఉన్నత న్యాయస్థానం గురువారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వంపై జస్టిస్ గవాయ్ ధర్మాసనం సీరియస్ అయ్యింది. మూడ్రోజుల వ్యవధిలో వంద ఎకరాల్లో చెట్లు కొట్టేయడం మామూలు విషయం కాదని ధర్మాసనం అభిప్రాయపడింది. దీన్ని చాలా సీరియస్ అంశంగా పరిగణించింది. చట్టాన్ని చేతుల్లోకి ఎలా తీసుకుంటారంటూ తెలంగాణ ప్రభుత్వాన్ని జస్టిస్ గవాయ్ ధర్మాసనం ప్రశ్నించింది. ఇది చాలా తీవ్రమైన అంశమని మండిపడింది. విచారణ సందర్భంగా తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన మధ్యంతర నివేదికను ఉన్నత న్యాయస్థానం పరిశీలించింది. అలాగే మీడియా, పత్రికల్లో వచ్చిన కథనాలను సైతం జస్టిస్ గవాయ్ ధర్మాసనం ముందు అమికస్ క్యూరీ పరమేశ్వర్ ఉంచగా.. వాటినీ పరిశీలించింది. కాగా, ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని సుప్రీంకోర్టు ప్రతివాదిగా చేర్చింది. ఇంత అత్యవసరంగా భూముల్లో చెట్లు- తొలగించి పనులు చేపట్టాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని ప్రశ్నించింది. దీనిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వం గత నెల 15న నియమించిన కమిటీలోని అధికారులు సైతం సమాధానం చెప్పాలని హుకుం జారీ చేసింది. ఎలాంటి ఉల్లంఘనలు జరిగినా.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగత బాధ్యత వహించాల్సి ఉంటు-ందని తెలిపింది. ఒకవేళ ఇది అటవీ ప్రాంతం కాకపోయినా.. చెట్లు కొట్టేసే ముందు సీఈసీ అనుమతి తీసుకున్నారా? అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన నివేదికలోని ఫోటోలు చూసి అక్కడి పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని చెప్పింది.

## థాయ్‌లాండ్, శ్రీలంకలో పర్యటన

### బ్యాంకాక్ చేరుకున్న ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,ఏప్రిల్3:**
ప్రధాని మోడీ బ్యాంకాక్ చేరుకున్నారు. అక్కడ ఘనస్వాగతం లభించింది. రెండు దేశాల పర్యటన కోసం గురువారం బయల్దేరి వెళ్లారు. గురువారం నుంచి థాయ్‌లాండ్, శ్రీలంకలో పర్యటించనున్నారు. థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్ ఎయిర్‌పోర్టులో దిగగానే మోడీకి ఘనస్వాగతం లభించింది. థాయ్‌లాండ్ అధికారులతో పాటు భారతీయులు భారీ స్వాగతం పలికారు. తొలుత రెండు రోజుల పాటు థాయ్‌లాండ్‌లో మోడీ పర్యటించనున్నారు. థాయ్‌లాండ్‌లో 6వ బిమ్‌స్టెక్ శిఖరాగ్ర సమావేశంలో మోడీ పాల్గొనన్నారు. పర్యటనలో భాగంగా థాయ్‌లాండ్ ప్రధాని పేటోంగ్‌టార్న్ షినవత్రాతో కూడా భేటీ అయి ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారు. ఇక సాయంత్రం బిమ్‌స్టెక్ సదస్సులో మోడీ పాల్గొంటారు. ఈ సదస్సులో భారత్‌తో పాటు- థాయ్‌లాండ్, బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్, మయన్మార్, భూటాన్ దేశాల అధినేతలు పాల్గొననున్నారు. ఇక ఈ సదస్సులో సాంకేతిక, ఆర్థిక సహకారంపై చర్చించనున్నారు.

## బిసి రిజర్వేషన్ల కోసం పోరాడుతాం

### రాష్ట్ర కాంగ్రెస్ నేతలకు రాహుల్ హామీ

**న్యూఢిల్లీ,ఏప్రిల్3:** బీసీ రిజర్వేషన్ల కోసం పార్లమెంటులో కొట్లాడుతామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.

గురువారం పార్లమెంట్‌లో అగ్రనేతలు సోనియా,రాహుల్ ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకుల బృందం కలిసింది. బుధవారం జంతర్ మంతర్‌లో బీసీ రిజర్వేషన్ల ధర్నా వివరాలను పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు, విప్ ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ అగ్రనేతలకు వివరించారు.

ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్ల విషయంలో అనుసరిస్తున్న వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ మాట్లాడుతూ.. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ వెన్నంటే ఉన్నారని అన్నారు. మేలు చేస్తే మరచిపోరని చెప్పారు.

రిజర్వేషన్లు బడుగు బలహీన వర్గాల్లో జీవితాల్లో మార్పులు తెస్తాయని అన్నారు. మరింత కష్టపడి అందరికీ సంక్షేమ ఫలాలను పంచాలని సూచించారు. ఈ సందర్భంగా తనను కలిసి రాష్ట్ర నాయకులను సోనియా గాంధీ ఆప్యాయంగా పలకరించారు.

## బిసి గర్జనకు రాహుల్ వస్తాడని చెప్పలేదు

### - అయినా కాంగ్రెస్ అగ్రనేత మద్దతు ఉంది - డిల్లీ బిసి గర్జాన సభపై పిసిసి చీఫ్

**హైదరాబాద్,ఏప్రిల్3:**
తెలంగాణ రాజకీయాల్లో కీలకంగా మారిన బీసీ రిజర్వేషన్లపై టీపీసీసీ నేత మహేష్ గౌడ్ స్పందించారు. రాహుల్ గాంధీ బీసీ గర్జనకు హాజరవుతారని కాంగ్రెస్ ఎప్పుడు ప్రకటించ లేదని స్పష్టం చేశారు. వక్ఫ్ బిల్లుతో సంబంధం ఉన్న అంశాల కారణంగా రాహుల్ గాంధీ ఈ కార్యక్రమానికి రాలేకపోయారని తెలిపారు. అయితే, బీసీ రిజర్వేషన్ల అంశంపై రాహుల్ గాంధీ పూర్తి మద్దతు ఇస్తారని హామీ ఇచ్చారు. అలాగే హైదరాబాదులోని సెంట్రల్ వర్సిటీ భూములపై ఇటీవల జరుగుతున్న చర్చ పై కూడా ఆయన స్పందించారు. ఐఈ÷ఖ భూములు ప్రభుత్వానికి చెందినవేనని, ఇది కోర్టు పరిధిలో ఉన్న అంశమని ఆయన తెలిపారు. విద్యాసంస్థల అవసరాల కోసమే ఈ భూములను వినియోగించుకుంటామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో జరిగిన భూ అక్రమాలపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అవి నిరూపించగలమని మహేష్ గౌడ్ అన్నారు. ప్రభుత్వ భూములు అక్రమంగా ఆక్రమణకు గురైన వాటిని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు హైడ్రా తీసుకువచ్చామని వివరించారు. తెలంగాణ అభివృద్ధికి బీఆర్ఎస్, బీజేపీ అడ్డుపడుతున్నాయని మహేష్ గౌడ్ విమర్శించారు. ప్రభుత్వం తీసుకుంటు-న్న అభివృద్ధి కార్యక్రమాలకు ఈ రెండు పార్టీలే ప్రధాన అడ్డంకిగా మారుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ఈ భూముల నుంచే మై హోమ్‌కు వంద అడుగుల రోడ్డు అనుమతి ఎలా ఇచ్చారని మహేష్ గౌడ్ ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో ఇదే ఎలా



జరిగిందో తమకు అనుమానం ఉందని, దానిపై విచారణ జరిపిస్తామని ప్రకటించారు. మూడేళ్లలో మేము అధికారంలోకి వస్తామని కేటీఆర్ పగటి కలలు కంటు-న్నాడు అంటూ మహేష్ గౌడ్ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

## అంతా మా ఇష్టం..?

### కరకగూడెం వైన్ షాపు లో

### వైన్ షాపుల్లోనే అధిక రేట్లకు మద్యం విక్రయాలు..!

### వేలల్లో పెట్టుబడులు లక్షల్లో సంపాదన.. తేలు కుట్టిన ఎక్సైజ్ శాఖ అధికారులు...

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో (తెలంగాణ తేజ న్యూస్ )**
దోచుకుంటాము.. దాచుకుంటాము.. మమ్మల్ని ఎవరు ఏం చేయలేరు అనే ధోరణి ప్రదర్శిస్తున్నారు కరకగూడెం వైన్ షాపు అంతా మా ఇష్టం మేము చెప్పిందే శాసనం అన్న చందంగా లేని మద్యం ) అమ్ముతూ బెల్టు షాపులకు మాత్రం అత్యధికంగా అమ్ముడుపోయే ( మూవింగ్ బ్రాండ్స్) మద్యం అమ్ముతూ గల్లా పెట్టే నింపుకుంటున్నారు. అదే ఏమిటని ప్రశ్నిస్తే మా దగ్గర ఇవే ఉంటాయి ఆ బ్రాండ్స్ కావాలంటే బెల్టు షాపుల్లోనే తాగాలంటూ ఉచిత సలహాలు ఇస్తున్నారు.

**అమ్ముడుపోని మద్యం షాపుల్లో.. అమ్ముడు పోయే మద్యం బెల్టుల్లో**
మద్యం వైన్ వ్యాపారస్తులు అధిక లాభాల కోసం కొత్త ఎత్తుగడలు వేశారు. ఇది కొంత కాలంగా జరుగుతున్నప్పటికీ ఈ సంవత్సరంలో మరింత మితిమీరింది. నాన్ మూవింగ్ బ్రాండ్స్ అయిన వైట్ హాల్, రాయల్ ఛాయిస్, ఓకే, డోనాల్డ్, మెన్షన్ హౌస్ ఆరెంజ్, బి సెవెన్, ఓసి బ్లూ బ్రాండ్లు మద్యం దుకాణాలలో అమ్ముతుంటే మూవింగ్ బ్రాండ్స్ అయినటువంటి (అత్యధికంగా విక్రయాలు జరిగే మద్యం ) ఐబి, రాయల్ స్టాగ్, మెన్షన్ హౌస్, ఒరిజినల్ ఛాయిస్, ఆఫీసర్ ఛాయిస్, చీఫ్ లిక్కర్ వంటి బ్రాండ్లు మాత్రం వైన్ షాప్ వెనకాల గోదాముల నుండి డైరెక్ట్ గా బెల్ట్ షాపులకే విక్రయిస్తున్నారు. ఇందులో ప్రతి క్వార్టర్ పై 20 రూపాయలు అధికంగా వసూలు చేస్తూ లాభాలు గడిస్తున్నారు. వీటిని బెల్ట్ షాప్ వ్యాపారస్తులు మరొక 20 రూపాయలు జోడించి అమ్ముతుండడం విశేషం. మద్యం ప్రియులు వారు తాగవలసిన బ్రాండ్లు బెల్ట్ షాపుల్లోనే ఉండడంతో అక్కడే సేవిస్తూ జేబులు గుల్ల చేసుకుంటున్నారు. ఇదంతా సంబంధిత అధికారులకు తెలిసినప్పటికీ అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై సమాజంలో పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

**గోదాముల్లో విక్రయాలకు అనుమతులు ఉన్నాయా.?**



కరకగూడెం 1 మద్యం దుకాణాలకు గోదాం అనుమతులున్నాయి. వారు మద్యం స్టాక్ పెట్టుకునేందుకు గోదాములు ఏర్పాటు చేసుకొని వాటికి అనుమతులు పొందాలి. కానీ ఇక్కడ ఒకటి గోదాములు ఉన్నట్టు తెలుస్తుంది. ఒకటి వైన్ షాప్ వెనకాల లోనే ఒక రూములో ఈ దానికి అనుమతులు ఉన్నాయా.? లేక అనాధికారికంగా ఉపయోగిస్తున్నారా అనే అంశం తెలియాల్సి ఉంది. ఇది ఇలా ఉంటే నిత్యం బెల్ట్ షాపులకు సరఫరా చేసే మద్యం అంతా గోదాముల నుండే విక్రయాలు చేపడుతున్నారు. స్టాక్ పాయింట్ కోసమే అనుమతులు ఇస్తే, ఆ నిబంధనలు పాటించకుండా ఇక్కడి నుండే బెల్ట్ షాపులకు విక్రయాలు చేపడుతున్నారు. రాష్ట్ర ఖజానాకు వైన్ షాపుల నుండి వచ్చే ఆదాయం కన్నా బెల్టు షాపుల ఆదాయమే సింహ భాగంగా మారింది. దీంతో అత్యధిక లాభాలు వస్తుండడంతో ఎక్సైజ్ శాఖ అధికారులు కూడా అంతగా పట్టించుకోవడం లేదని తెలుస్తోంది ...!


## విలేకరులు కావలెను...

తెలంగాణ తేజ

తెలుగు జాతీయ దినపత్రిక

తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాల నుంచి

తెలంగాణ తేజ తెలుగు జాతీయ దినపత్రికకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు ఆర్‌సీ ఇంచార్జ్‌లు, మరియు మండల రిపోర్టర్లు కావలెను..

Follow : www.telanganateja.com

సంప్రదించాల్సిన నంబర్ : 90006 88122

voice for the better society

# మోడల్ పాఠశాలలో వార్షిక దినోత్సవ వేడుకలు

**సాంప్రదాయ నృత్యాలతో అలరించిన విద్యార్థులు - వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తాం**

**ప్రిన్సిపాల్ సారా తస్నీమ్**



**మందమర్రి ఏప్రిల్ 03 (తెలంగాణ తేజ న్యూస్)**

తెలంగాణ మోడల్ పాఠశాలలో కార్పొరేట్ స్థాయి పాఠశాలలకు దీటుగా పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తామని ప్రిన్సిపాల్ సారా తస్నీమ్ తెలిపారు. మందమర్రి పట్టణంలోని తెలంగాణ మోడల్ పాఠశాల 2024 - 25 సంవత్సర వార్షిక దినోత్సవ వేడుకలను పాఠశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో గురువారం అట్టహాసంగా నిర్వహించిన ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎంఈఓ దత్తుమూర్తి, పి శ్రీనివాస్ ఎంఐఎస్ కోఆర్డినేటర్, రాజ్ కుమార్ ఏఎస్ఒ, జ్యోతి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, 2024 - 25 సంవత్సరానికి బదిలీపై వచ్చిన నూతన ఉపాధ్యాయ బృందంతో కార్పొరేట్ స్థాయి పాఠశాలలకు దీటుగా పదవ తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. విద్యార్థుల ఉత్తీర్ణతకువిద్యార్థుల క్రమశిక్షణ ఉపాధ్యాయుల బోధన సహకారం ముఖ్య కారణం అన్నారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ పెద్దలపై గౌరవం, చదువుల్లో శ్రద్ధ, క్రమశిక్షణ పాటిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ వేడుకలలో భాగంగా జానపద, సాంస్కృతిక, సాంప్రదాయ, మోడ్రన్ పాటల విభాగాలలో భరతనాట్యం, శివ తాండవం, దుర్గమ్మ కొలుపు నృత్యాలలో విద్యార్థుల వేషధారణ ప్రదర్శించిన తీరు అందరిని అలరించాయి. ఈ కార్యక్ర ంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# ఆరెకుల ఆరాధ్య దైవం శివాజీ మహారాజ్‌కు ఘన నివాళులు



**సైదాపూర్ తెలంగాణ తేజ న్యూస్ ఏప్రిల్ 3**

కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం ఆరేపల్లిలో మహనీయుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతిని పురస్కరించుకొని ఘనంగా నివాళులు అర్పించారు. గ్రామంలోని శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి, దీపారాధన చేసి, శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరేపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కోలే అశోక్, కరీంనగర్ జిల్లా శివాజీ ఉత్సవ కమిటీ చైర్మన్ దోకిడి తిరుపతి, దుమల శ్రీధర్, వర్ని మణికంఠ, గర్రెపల్లి శివాజీ ఉత్సవ కమిటీ చైర్మన్ మోకిడి శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొని శివాజీ మహారాజ్ సేవలను స్మరించుకున్నారు. శివాజీ మహారాజ్ సేవలను కొనియాడుతూ... ఈ సందర్భంగా ప్రసంగించిన నేతలు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ ధైర్య సాహసాలను, దేశభక్తిని కొనియాడారు. అతని పాలనలో ధర్మం, న్యాయం, ప్రజల సంక్షేమం ముఖ్య పాత్ర వహించాయని గుర్తు చేశారు. "శివాజీ మహారాజ్ తన జీవితాన్ని హిందూ సామ్రాజ్య స్థాపనకు అంకితం చేసి, మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి స్వతంత్ర హిందవ రాజ్యాన్ని నిర్మించారు" అని నేతలు గుర్తు చేసుకున్నారు. గ్రామంలో ఉత్సవ వాతావరణంవర్ధంతి కార్యక్రమంలో భాగంగా గ్రామ యువత పెద్ద ఎత్తున పాల్గొని శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించారు. పలు భజనలు, ప్రసంగాలు నిర్వహించి ఆయన గౌరవార్హమైన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, "యువత శివాజీ మహారాజ్ ఆశయాలను అనుసరిస్తూ దేశభక్తి, ధైర్యం, సమానత్వం వంటి విలువలను పాటించాలి" అని పిలుపునిచ్చారు. శివాజీ మహారాజ్ %-% అజరామరంసమాజ హితాన్ని ప్రథమంగా భావించి, ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన శివాజీ మహారాజ్ జీవితం యుగయుగాల పాటు ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తుందని నేతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ సమస్త గ్రామస్తులు ఘనంగా నివాళులు అర్పించారు.

# అట్రాసిటీ కేసులో ఏసీపీ విచారణ



**శంకరపట్నం మండలంలోని 03ఏప్రిల్(తెలంగాణ తేజ న్యూస్**

కాచాపూర్ గ్రామానికి చెందిన పై ఇటీవల ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయ్యింది. కాగా, సంబంధిత కేసుపై గురువారం రోజున హుజరాబాద్ రూరల్ ఏసీపీ జి. శ్రీనివాస్ విచారణ చేపట్టారు. ఈ విషయంపై కాచాపూర్ వెళ్లి కేసుకు సంబంధించిన సాక్షుల నుండి పూర్తి వివరాలను సేకరించారు. కార్యక్రమంలో హుజురాబాద్ రూరల్ సీఐ పులి.వెంకట్, ఎస్సై కొత్తపల్లి. రవి తదితరులు పాల్గొన్నారు.

# స్కానింగ్ సెంటర్‌ల ఆకస్మిక తనిఖీ

**జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి**



**కోరుట్ల,ఏప్రిల్ 3 ( తెలంగాణ తేజ )**

గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధిత చట్టం 1994 ప్రకారం లింగ నిర్ధారణ చేసి ఆడ ,మగ అని చెప్పడం చట్టరీత్యా నేరమని మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నాడు ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ గారి ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ లో భాగంగా కోరుట్ల లోని స్కానింగ్ సెంటర్లను, తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు స్కానింగ్ సెంటర్లలో స్కానింగ్ మిషన్స్ మరియు డాక్టర్ల అర్హత ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తు చేసుకున్న విధంగానే ఉన్నాయా అని నిర్ధారించుకున్నారు. ఫారం ఎఫ్ లు ప్రతినెల 5వ తారీఖు లోపు వారికి కేటాయించబడిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర%శీ% , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఐలాపూర్ లలో సబ్మిట్ చేయవలసిందిగా ఆదేశించారు. ఫారం ఎఫ్ లు ఆన్లైన్లో, ఆఫ్లైన్లో ఒకే విధంగా ఉండాలన్నారు. లింగ నిర్ధారణ చేసేటప్పుడు పేషంట్లకు కనపడే విధంగా ఇక్కడ లింగ నిర్ధారణ చేయబడదు – లింగ నిర్ధారణ చేసినచో కఠిన చర్యలు తీసుకోబడతాయి అను ఫ్లెక్సీ బోర్డులు , ఫోం బోర్డులు ఏర్పాటు చేయవలెనని డాక్టర్ జైపాల్ రెడ్డి తెలిపారు. ఈ నిబంధనలు అతిక్రమించి లింగ నిర్ధారణ చేసినచో జరిమానా విధించబడడమే కాకుండా గర్భిణీ మినహా ప్రోత్సహించిన వారిపై కూడా జరిమానా మరియు మూడు నెలల జైలు శిక్ష కూడా ఉంటుందని, వైద్యుల యొక్క రిజిస్ట్రేషన్ కూడా రద్దుపరిచబడతాయని తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై నోటీసులు జారీ చేయబడతాయి. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్స్ కటుకం భూమేశ్వర్, తరాల శంకర్, ఆరోగ్య విస్తీర్ణ అధికారి రాజేశం, హెల్త్ సూపర్వైజర్ ఇండివర శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఘనంగా గ్రాడ్యువేషన్ డే వేడుకలు

**మంచి భవిష్యత్తు కోసం విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి - ఎమ్ ఈ ఓ**

**అభినందనలతో ముగిసిన ఓపెన్ హౌస్, గ్రాడ్యువేషన్ డే కార్యక్రమం**





**కరీంనగర్ / సైదాపూర్ తెలంగాణా తేజ న్యూస్**

సైదాపూర్, ఏప్రిల్ 3: మండలకేంద్రంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఓపెన్ హౌస్, గ్రాడ్యువేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్ ఈ ఓ కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులకు సర్టిఫికెట్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. ఈ వేడుకల్లో కరస్పాండెంట్ సతీష్ కుమార్, ప్రిన్సిపాల్ అనగోని తిరుపతి, సింగిల్ విండో చైర్మన్ కొత్త తిరుపతి రెడ్డి, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు సోమారపు రాజయ్య, మాజీ సర్పంచ్ కొండా గణేష్, మాజీ ఎంపీటీసీ జంపాల సంతోష్, సింగిల్ విండో డైరెక్టర్ బొమ్మగాని రాజు, నాయకులు కూతురు విద్వాన్ రెడ్డి, గోపగోని నవీన్ కుమార్, బోనగిరి అనిల్, తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు. స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ అందర్నీ ఆకట్టుకున్నారు. గ్రాడ్యువేషన్ డే సందర్భంగా విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించారు.

# కోరుట్ల పట్టణంలోని వేములవాడ రోడ్

# ఆంజనేయ స్వామి ఆలయంలో ఆంజనేయ స్వామి విగ్రహం ఏర్పాటు

**కోరుట్ల ఏప్రిల్ 3 ( తెలంగాణ తేజ )**

కోరుట్ల పట్టణంలోని వేములవాడ రోడ్ లో గల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం సమీపంలో భారీ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని గురువారం క్రేన్ సహాయంతో మున్నూరు కాపు సంఘం నాయకులు ఏర్పాటు చేశారు. ఈ విగ్రహం ఈ ప్రాంతానికి సనాతన ధర్మ ప్రాముఖ్యత ఏర్పడుతుందని ప్రజలలో భక్తి భావం ఏర్పడుతుందని మున్నూరు కాపు సంఘం నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. విగ్రహం ఏర్పాటు చేయగానే హనుమాన్ దీక్ష స్వాములు కాలనీలోని ప్రజలు ఎంతో ఆనందంగా అక్కడ ఆంజనేయస్వామి విగ్రహం ముందు ఫోటోలు దిగి ఈ ప్రాంతానికి హనుమాన్ నగర్ పేరు పెడితే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేస్తూ సంబరాలు చేసుకున్నారు.

## గోధావరిఖని మార్కండేయకాలని లోనిపోచమ్మ తల్లిని దర్శించుకున్న బిఆర్ టియు జె ఏ సి నాయకులు



**తెలంగాణ తేజ ఏప్రిల్ – 03** పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : రామగుండం కార్పోరేషన్ గోధావరిఖని మార్కండేయకాలని లోని 26వ డివిజన్ రాజేష్ టాకిస్ అడ్డా లో కొత్తగా కొలువై ఉన్న పోచమ్మ తల్లిని బి ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శి నీలారపు రవి, జె ఏ సి జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు రేణికుంట్ల సురేష్, జె ఏ సి జిల్లా ప్రధాన కార్యదర్శి అయిందాల సదానందం, జిల్లా కోశాధికారి లెంకల వెంకట్ రెడ్డి లు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్కలపల్లి ఆటో యూనియన్ అధ్యక్షులు జెక్కుల మల్లేష్, ప్రధాన కార్యదర్శి పసువుల విజయ్, ఎఫ్ సి గేట్ ఆటో యూనియన్ అధ్యక్షులు దామెర నరేష్, ప్రధాన కార్యదర్శి తిర్యాని వెంకటేష్, సభ్యులు యాగళ్ల శ్రీనివాస్, ఇప్పాల్లపెల్లి సంపత్, దామెర శ్రీను, భుద్దారపు శ్రీను, గాజుల రాజేందర్, తుంగపెల్లి నర్సయ్య, ఉదయ్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బైక్ అదుపుతప్పి మహిళకు గాయాలు



**శంకరపట్నం03ఏప్రిల్(తెలంగాణ తేజ న్యూస్)** మండలం వివరాల్లోకి వెళ్తే దుర్శేడ్ గ్రామానికి చెందిన గాజుల చంద్రకళ(55) తన కుమారుడు విక్రమ్ తో కలిసిముత్తారం తన బంధువుల దహన సంస్కారాలకు వచ్చి వెళుతుండగా ముత్తారం గుట్ట దగ్గర బైకు అదుపుతప్పడంతో చంద్రకళ బైక్ మీద నుండి కింద పడడంతో చంద్రకళకు కాళ్లకు చేతులకు ముఖానికి గాయాలు అయ్యాయి. అది చూసిన స్థానికులు 108 కి ఫోన్ చేయడంతో 108 సిబ్బంది ఈఎంటి గూడూరి సతీష్ రెడ్డి పైలెట్ కాజా ఖలీల్ ఉల్లా హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని చంద్రకళను అంబులెన్స్ లోనికి తీసుకొని ప్రథమ చికిత్స అందిస్తూ హుజురాబాద్ ఏరియా హాస్పిటల్ కి తరలించడం జరిగింది.

## వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవి మాదిగ సామాజిక వర్గానికి కేటాయించాలి

### ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు లాల్ కుమార్



**కంగ్టి ఏప్రిల్ 03 ( తెలంగాణ తేజ న్యూస్ )** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి మాదిగ సామాజిక వర్గానికే కేటాయించాలని కంగ్టి మండలంలోని తడ్కాల్ క్లస్టర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు లాల్ కుమార్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ గతంలో గడచిన అనేక సంవత్సరాలుగా ఉన్నత స్థాయి కుల సముదాయాలకు వ్యవసాయ మార్కెట్ చైర్మన్గా నియమించి,మాదిగ సామాజిక వర్గానికి విస్మరించారని మండిపడ్డారు.నామినేటెడ్ పోస్టులతో మొదలుకొని వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ వరకు మాదిగ సామాజిక వర్గానికి చోటు కల్పించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.మాదిగ సామాజిక వర్గానికి అనాది కాలం నుంచి ఓట్ల కొరకు మాత్రమే ఉపయోగించుకుంటున్నారు కానీ,మాదిగ సామాజిక వర్గ సభ్యులకు ఎటువంటి పదవులు కల్పించే ప్రయత్నం గత ప్రభుత్వం పట్టించుకోలేదని ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వ ఖేడ్ నియోజకవర్గం ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్,అధికారం చేపట్టి 16 నెలలు గడుస్తున్న మాదిగ సామాజిక వర్గానికి పట్టించుకునే పాపాన పోలేదని మండిపడ్డారు.ఇప్పటికైనా మాదిగలకు ఖేడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా మాదిగలకు కేటాయించి నియుక్తి చేయాలని డిమాండ్ చేస్తున్నారు.లేనియెడల 20వేల డప్పులతో ఉద్యమాన్ని కొనసాగిస్తామని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈ విషయంపై చొరవ తీసుకోకా ఆశ మాసిగా వదిలేస్తే రాబోయే స్థానిక ఎన్నికల్లో మాదిగ సామాజిక వర్గం సత్తా చూపిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉపాధ్యా యులు అంజయ్య,ఎర్రోళ్ల.మొగులయ్య,ఎర్రోళ్ల.చిన్న సాయిలు,మేత్రి సాయిలు, ఎర్రోళ్ల జైపాల్,ఎర్రోళ్ల.డేవిడ్,ఘనపూర్ మేత్రి.సాయిలు, ఎర్రోళ్ల.రాజశేఖర్, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడికి ఉచిత సన్న బియ్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం



**శంకరపట్నం 04ఏప్రిల్ (తెలంగాణ తేజ న్యూస్ )** గద్దపాక గ్రామంలోని గురువారం రోజున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి ఉచిత రేషన్ సన్న బియ్యం పథకం మన రాష్ట్రంలో ప్రారంభించడం జరిగింది.ఉమ్మడిగద్దపాక గ్రామం మరియు నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడ్డ అంబేద్కర్ నగర్ గ్రామం లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మానకొండూరు నియోజకవర్గం శాసనసభ్యులు. డాక్టర్ శ్రీ కవ్వంపల్లి. సత్యనారాయణ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ శంకరపట్నం మండల అధ్యక్షుడుశ్రీ గోపగోని బసవయ్య గౌడ్ ఉచిత రేషన్ సన్న బియ్యం పథకం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శనగరపు అంజి, కనుకుంట్ల సాగర్, నందికొండ మహేందర్, రెడ్డిగొర్ల కుమార్,సోమిడి మల్లయ్య, వాసాల అంకుస్, సోమిడి కొమురయ్య, తాటిపాముల మహేష్, చిత్తారి అజయ్, మాచర్ల వెంకటేష్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ ఆలయంలో ఘనంగా సామూహిక హెూమాలు





**తెలంగాణ తేజ ఏప్రిల్ – 03పెద్దపల్లి జిల్లా ప్రతినిధి** : గోదావరిఖని మార్కండేయ కాలనీలో నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ దేవాలయ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో రెండవ రోజు గురవారం రేణుక ఎల్లమ్మ, జమదగ్ని మహర్షి, ఉత్సవ విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమంలో బాగంగా సామూహిక హెూమాలను ఆలయ ప్రతిష్టాపనాచార్యులు దుద్దిల్ల మనోహర అవధాని మరియు వేద బ్రాహ్మణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని గౌడులు పెద్ద ఎత్తున హాజరై పండితుల ఆశీర్వచనాలు తీసుకున్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఆలయ ఉత్సవ కమిటి ఆద్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ఠాపనకు ముస్తాబైన రేణుక ఎల్లమ్మ దేవాలయం నేడు రేణుకామాత పరివార దేవత మూర్తుల విగ్రహ ప్రతిష్ఠాపన విజయవంతం చేయండి రేణుకాఎల్లమ్మ దేవాలయకమిటి ఆద్వర్యంలో నేడు రేణుకామాత, జమదగ్ని మహర్షి, పరివార దేవతల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి గౌడ కులబాంధవులు రామగుండం పారిశ్రామిక ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆలయ ఉత్సవ కమిటి నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెరుగు హనుమంతు గౌడ్, బాలసాని స్వామి గౌడ్, వంగ శ్రీనివాసు గౌడ్, బాలసాని, కొమురయ్య గౌడ్, కోట రవి గౌడ్, మోడెం సురేందర్ గౌడ్, బెందే నాగభూషణం గౌడ్ నేరెళ్ల భీమయ్య గౌడ్, పొన్నం అంజయ్య గౌడ్, పైడిపల్లి రామ్మూర్తి, పొన్నం విజయ్ కుమార్ గౌడ్, పొన్నం విద్య లక్మన్ గౌడ్, బండి రమేష్ మూల అశోక్ గౌడ్ మాచిడి రాజు గౌడ్ ఐర్నేని యాదగిరి గౌడ్, నాగుల రమేష్, గుర్రం గోపి, మండ రమేష్ గౌడ్, మాచిడి మహేందర్ గౌడ్, గున్నాల శ్రీదర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

### హెచ్.సి.యు. భూములను వేలం వేసే ఆలోచనను రాష్ట్రప్రభుత్వం విరమించుకోవాల

### ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి,మచ్చ రమేష్



**తేజ న్యూస్ ఏప్రిల్ 3 (కరీంనగర్ టౌన్)** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (%ుజఖ%) భూముల్ని కాపాడాలని,%ుజఖ% విద్యార్థులపై లాఠీచార్జి నిరసిస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు సెక్రటేరియట్ ముట్టడించాలని పిలుపునిచ్చిన సందర్భంగా ఈరోజు నిర్వహించే సచివాలయం ముట్టడి కార్యక్రమానికి వెళ్ళనీయకుండా తెల్లవారు ఝూమున ఇంటి వద్దకు వచ్చి ఏఐఎస్ఎఫ్ నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడం జరిగింది.ఈసందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు రామారపు వెంకటేష్, మచ్చ రమేష్ లు మాట్లాడుతూ.. అక్రమ అరెస్టు తో ఉద్యమాలను ఆపలేరని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హెచ్.సి.యు. విద్యార్థుల పట్ల కర్కశంగా, అత్యంత పాశవీకంగా వ్యవహరిస్తూ, అక్రమ లాఠీ చార్జీలకు పాల్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులపై లాఠీ ఛార్జి కి పాల్పడిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. హెచ్.సి.యు. భూములను కార్పొరేట్, పెట్టుబడిదారులకు అప్పగించే చర్యలను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం హెచ్సీయూలో చెట్లను నరికి వేస్తూ పర్యావరణాన్ని దెబ్బతీసే చర్యలను విరమించుకోవాలని అన్నారు.ప్రభుత్వ భూములను, విశ్వవిద్యాల యాల భూములను పరిరక్షించాల్సిన ప్రభుత్వమే వాటిని తెగ నమ్మాలని చూడటం కంచే చేను మేసిన చందంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి, భవిష్యత్ విద్యార్థుల ప్రయోజ నాలకు, యూనివర్సిటీలో పరిశోధనల అభివృద్ధికి, నాణ్యమైన ప్రయోగశాలల నిర్మాణానికి ఉపయోగపడే భూములను వేలం వేసే పద్ధతులను విడనాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రేకుర్తి,విద్యానగర్‌లో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

### అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి పాదయాత్ర ప్రారంభించిన

### సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి







**తేజ న్యూస్ ఏప్రిల్ 3( కరీంనగర్)** జై బాపు,జై భీమ్,జై సంవిదాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ రేకుర్తి మెయిన్ రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహం నుండి ప్రారంభమై 17,18,19,20,39 డివిజన్ల మీదుగా కొనసాగించి విద్యానగర్ వాటర్ ట్యాంక్ వద్ద ముగిసింది.ఈ సందర్భంగా పాదయాత్రను ఉద్దేశించి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన గాంధీ మహాత్ముడిప్రాధాన్యత తగ్గించే విధంగా బిజెపి ప్రవర్తిస్తుందని అదే విధంగా పార్లమెంట్ లో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అంబేద్కర్ ను అవమానపరచే విధంగా వ్యాఖ్యలు చేయడం బాధాకరమని రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు పన్నుతున్న వారికి వ్యతిరేకంగా అంబేద్కర్ రచించిన రాజ్యాంగం యొక్క ప్రాధాన్యతను ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రజల్లోకి పాదయాత్ర ద్వారా వెళ్తున్నామని అన్నారు.ఈ పాదయాత్రలో కరీంనగర్ నియోజక వర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్,%ర్% సెల్ శ్రవణ్ నాయక్, %ంష% సెల్ కొరివి అరుణ్ కుమార్,బాలబాద్రి శంకర్, జక్కుల మల్లేశం, బోనాల శ్రీనివాస్, ఎండీ చాంద్,బబ్లు వర్మ, నర్స గౌడ్, వరాల నర్సయ్య,అస్తపురం రమేష్, గన్ను మహేందర్ రెడ్డి,అస్తపురం తిరుమల, వెన్నం రజిత రెడ్డి, జూపాక సుదర్శన్,కాంపెల్లి కీర్తి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామార్శ

**తెలంగాణ తేజ( గంగాధర )** గంగాధర మండలం కురిక్యాల గ్రామానికి చెందిన ఒగ్గరి ప్రశాంత్ అనే యువరైతు రెండు రోజుల క్రితం కరెంటు షాక్‌తో మృతి చెందగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతికి గల కారణాలను తెలుసుకొని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రశాంత్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులో ప్రశాంత్ కుటుంబానికి అండగా ఉండి అన్ని విధాల సహాయ సహకారాలు అందజేస్తామని పేర్కొన్నారు.





# అద్భుత చిత్రరాజం..ఆదిత్య 369



అప్పట్లో ఆదిత్య-369 అద్భుత విజయం సాధించింది. అంతేకాదు మంచి సినిమాగా నిలిచింది.దర్శకుడు సింగీతం ఖాతాలో హిట్ పడింది. ఆయన ప్రతిభన్ మరోమరాఉ చాటింది. ఈ సినిమా గురించి ... ఇదేం నేపథ్యంఅని అప్పట్లో చాలామంది సందేహించారు. సినిమా విడుదలై, ప్రేక్షకులను కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లడం చూసి ఆశ్చర్యపోయారు. దాదాపు 34 ఏళ్ల క్రితం తెరకెక్కిన ఈ సినిమా అధునాతన సాంకేతిక విలువలతో ఈ నెల 4న రీ రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు నాటి విశేషాలు పంచుకున్నారు. హాలీవుడ్ మూవీ 'బ్యాక్ టు-ది ఫ్యూచర్' స్ఫూర్తితో 'ఆదిత్య 369' తీశానని అనడాన్ని తిప్పికొట్టారు. ది టైమ్ మిషన్' నవలను తాను కాలేజీ రోజుల్లోనే చదివానని, అందులోని ఆసక్తికర అంశాల గురించి స్నేహితులతో చర్చించేవాడిని. డైరెక్టర్‌ని అయిన తర్వాత ఆ కాన్సెప్టుతో సినిమా చేస్తే బాగుంటుందనిపించింది. ఓ సారి విమాన ప్రయాణం చేస్తుండగా ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంతో నా ఆలోచన చెప్పా. ఎంతో ఉత్సాహం చూపిన ఆయన 'ఐడియా బాగుంది. తప్పకుండా చేద్దాం' అని అన్నారు. ఇద్దరు ముగ్గురు ప్రముఖ నిర్మాతలకు ఆయనే ఈ కథ వినిపించారు. కానీ, వారికి సైన్స్ ఫిక్షన్ కాన్సెప్టు అర్థం కాలేదు. ఇదేదో ఫాంటసీ సినిమా అనుకున్నారు. కథపై నమ్మకం ఉన్న ఎస్పీబీ పట్టు వదలకుండా.. నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్‌ను సంప్రదించారు. ఆయనకు బాగా నచ్చడంతో సినిమా పట్టాలెక్కింది. హీరో పాత్రకు ముందు నుంచీ బాలకృష్ణనే అనుకున్నాం. స్టోరీ విన్న వెంటనే ఆయన నటించేందుకు అంగీకరించారు. హీరోయిన్‌గా విజయశాంతి బాగుంటుందని కృష్ణప్రసాద్, బాలకృష్ణ అనుకున్నారు. డేట్స్ సర్దుబాటుకాకపోవడంతో ఆమె నటించలేకపోయారు. ఓ దర్శకుడు మోహిని గురించి చెప్పగా.. ఆడిషన్ చేసి కథానాయికగా ఆమెను ఎంపిక చేశాం. బాలీవుడ్ నటుడు టీనూఆనంద్‌ను ప్రొఫెసర్ పాత్రకు తీసుకున్నామని అన్నారు. టైటిల్ విషయంలో కృష్ణప్రసాద్ ఏమైనా అనుకుని ఉండొచ్చుగానీ నేను ముందు నుంచీ 'ఆదిత్య' పేరునే ఫిక్స్ అయ్యా. అలా 'ఆదిత్య 369' అయిందని సింగీతం వివరించారు.

## ఆలియా భట్‌తో పోల్చకండి ప్లీజ్

### నటి షాలినీ పాండే వెల్లడి

బాలీవుడ్ నటి అలియాభట్‌తో తనని పోల్చి చూడటంపై తనకు ఏమాత్రం నచ్చలేదని నటి షాలినీ పాండే అన్నారు. తనని తనలా గుర్తిస్తే చాలని ఓఇంటర్వ్యూలో చెప్పారు. ప్రేక్షకులు నన్నెంతగానో ప్రేమిస్తున్నారు. వారి ప్రేమాభిమానాలు వెలకట్టలేనివి. కొంతమంది నన్ను నటి అలియాభట్‌తో పోలుస్తూ తమ ప్రేమను తెలియజేస్తున్నారు. మనకు ఇండస్ట్రీలో ఇప్పటికే ఒక అలియా ఉన్నారు. కాబట్టి, ఆమెలా మరొకరు అవసరం లేదు. ఆమెలా ఉండాలని వేరొకరు అనుకోరు. ఎందుకంటే, ఆమె అద్భుతమైన నటి. సినిమాల్లోనే కాదు. నిజ జీవితంలోనూ ఆమె ఎంతో ఉన్నతంగా ఉంటారు. నేను కూడా ఆమె నుంచి ఎంతో స్ఫూర్తి పొందుతుంటానని అన్నారు. నాకంటూ ఒక గుర్తింపు తెచ్చుకోవాలనేది నా ఉద్దేశం అని షాలినీ పాండే తెలిపారు. 2017లో విడుదలైన 'అర్జున్ రెడ్డి'తో ఆమె హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు. తొలి చిత్రంతోనే గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం ఆమె బాలీవుడ్‌లో సినిమాలు, సిరీస్‌లు చేస్తున్నారు. షాలినీ పాండే ఇటీవల నటించిన వెబ్‌సిరీస్ 'డబ్బా కార్టెల్'. షబానా అజ్మీ, జ్యోతిక కీలక పాత్రల్లో నటించారు. నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది.

## చిరంజీవితో నాని సినిమా

### అంచాలను పెంచిన ప్రకటన

నేచురల్ స్టార్ నాని ఇప్పుడు హీరోగా కన్నా నిర్మాతగానే అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. కారణం ఆయన చేసే ప్రతి సినిమా కూడా సూపర్ హిట్ అవుతుంది. రీసెంట్‌గా కోర్ట్ అనే సినిమాతో పెద్ద విజయం సాధించారు. ఈ క్రమంలో నాని అంటే మంచి సినిమాలు చేస్తాడని ఫ్యాన్స్ తో పాటు ప్రేక్షకులు, కూడా ఫిక్స్ అయ్యారు. ప్రస్తుతం నాని శైలేష్ కొలను దర్శకత్వంలో సొంత బ్యానర్ లో హిట్3 సినిమా చేస్తున్నాడు. అలానే ది ప్యారడైజ్ అనే చిత్రంలోను నటిస్తున్నాడు. అయితే రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నాని తన ఫ్యూచర్ ప్రాజెక్టుల గురించి కొన్ని ఆసక్తికర విషయాలను వెల్లడించాడు. త్వరలో దసరా డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెలతో చిరంజీవి ఓ ప్రాజెక్ట్ చేయనుండగా, దీనికి నాని సహ నిర్మాతగా వ్యవహరించనున్నారు. ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు బాగా ఉన్నాయి. అందుకు కారణం ఈసారి మళ్లీ రక్తం పారాల్సిందే అంటూ శ్రీకాంత్ చాలా వయెలెంట్ సినిమా చేస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. దీని గురించి తాజా ఇంటర్వ్యూలో నాని మాట్లాడుతూ.. చిరంజీవి గారు అనగానే డ్యాన్స్, యాక్షన్ అని మనం ఒక అభిప్రాయానికి వచ్చేశాం..కానీ ఆయన అంతుకుమించి.. చిరంజీవి కేవలం అది మాత్రమే కాదు.. ఆయన్ని ప్రతి ఫ్యామిలీలో ఒక మెంబర్‌గా భావిస్తాం.. కానీ ఆ విషయాన్ని మనం మర్చిపోయి వేరే దేనిపైన ఫోకస్ చేస్తున్నాం. ఇప్పుడు శ్రీకాంత్ మ్యాడ్‌నెస్‌ని చిరంజీవి గారి సినిమా అంటే అది చాలా సూపర్ కాంబో.. అసలు నా లైఫ్‌లో చిరంజీవి గారి లాంటి స్థాయి వ్యక్తిని పెట్టి నేను ఓ సినిమా తీస్తానని ఎప్పుడూ ఊహించలేదు.. కానీ అనుకోకుండా ఇది కుదిరింది.. ఇది గొప్ప బాధ్యతగా భావిస్తున్నా.. ఖచ్చితంగా ది బెస్ట్ ఇస్తాం అంటూ నాని కామెంట్స్ చేశారు. ప్రస్తుతం నాని చేసిన కామెంట్స్‌తో మూవీపై అంచనాలు అమాంతం పెరిగాయి.

## రెండో సినిమా ప్రకటించిన నీహారిక

### సంగీత్ శోభన్‌తో తదుపరి చిత్రానికి రెడీ

మెగా బ్రదర్ నాగబాబు ముద్దుల తనయ నిహారిక యాంకర్‌గా, హీరోయిన్‌గా,నిర్మాతగా టాలీవుడ్ ఇండస్ట్రీలో సత్తా చాటుతుంది. హీరోయిన్‌గా నిహారిక చేసిన సినిమా ఒక్కటి హిట్ కాలేదు. దాంతో నిర్మాత అవతారం ఎత్తింది. నిహారిక నిర్మించిన కమిటీ కుర్రోళ్లు సినిమా సంచలన విజయం సాధించింది. ముందుగా హీరోయిన్ గా, తర్వాత వెబ్ సిరీస్ ల్లో నటించిందికానీ చివరకు నిర్మాతగా స్థిరపడింది. నిహారిక ఇటీవలే చిరంజీవి విశ్వంభర చిత్రంలోని ఓ పాటలో షూటింగ్ లో పాల్గొంది. ఈ పాటలో సాయిధరమ్ తేజ్ కూడా పాల్గొన్నారు. నటిగా మంచి మార్కులు దక్కించుకోలేకపోయిన నిహారిక నిర్మాతగా సత్తా చాటుతుంది. కొత్త డైరెక్టర్, కొత్త నటీనటులతో చిన్న సినిమాగా వచ్చిన కమిటీ- కుర్రోళ్లు చిత్రం 50 కోట్ల వసూళ్లు సాధించి అందరి దృష్టిని ఆకర్షించింది.. ఇప్పుడు నిహారిక నిర్మాతగా రెండో సినిమాతో పలకరించబోతుంది. తన రెండు సినిమాని అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమాలో ఫుల్ ఫామ్ లో ఉన్న నటుడు సంగీత్ శోభన్ హీరోగా నటించబోతున్నాడు. మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ సినిమాలతో పాటు- ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ, 3 రోజెస్.. పలు సిరీస్ లతో ఫుల్ ఫేమ్ తెచ్చుకున్న సంగీత్ ఇందులో మెయిన్ లీడ్ పోషించబోతున్నాడు. సంగీత్ సోలో హీరోగా నటించనున్న తొలి సినిమా ఇదే. ఈ సినిమాకు మానస శర్మ దర్శకత్వం వహిస్తున్నారు. అయితే ఈ ఇద్దరు గతంలో నిహారికతో కలిసి పని చేశారు. నిహారిక రూపొందించిన వెబ్ ప్రాజెక్ట్స్‌లో హీరో సంగీత్ శోభన్, డైరెక్టర్ మానస శర్మ భాగం అయ్యారు. జీ5తో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ రూపొందించిన వెబ్ సిరీస్ 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ'కి మానస శర్మ రచయితగా పని చేశారు. 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ'లో సంగత్ శోభన్ ప్రధాన పాత్ర పోషించారు. ఇక సోనీ లివ్ రూపొందించిన 'బెంచ్ లైఫ్'కి మానస శర్మ దర్శకురాలిగా పని చేశారు. గతంలో ఈ ముగ్గురు కలిసి అద్భుతాలు చేయగా, ఇప్పుడు ఫీచర్ ఫిల్మ్ సరికొత్త హిస్టరీ క్రియేట్ చేసేందుకు రెడీ అయ్యారు.




printed, published and own by: M.RAMESH, printed at : SATYANARAYANA PRINTERS THILAK ROAD KARIMNAGAR, PIN CODE 505001, TELANGANA STATE
place of publication H.NO: 6-6-288, SHARMANAGAR, KARIMNAGAR, EDITOR : M. RAMESH Cell No : 9000688122 RNI No : AP TEL/ 2008/25563.
Hyderabad Office : 10-2-617 Central Bank colony LB Nagar, Hyderabad- 500 075